ప్రయాణం.. ప్రాణసంకటం

- జాతీయ రహదారిపై గుంతలు
- అవస్థ పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



ప్రత్యామ్నాయ కాలువ వంతెనపై ఉన్న గుంతలు



సత్తుపల్లి రింగ్ సెంటర్‌లో జాతీయ రహదారిపై ఏర్పడిన భారీ గుంతలు

పలు మండలాల్లోని గ్రామీణ రహదారులు అధ్వానంగా మారాయి. ఎప్పుడో వేసిన రోడ్ల తరవాత కనీస మరమ్మతులకు నోచుకోవడం లేదు. గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే దిక్కులేదు. కొన్ని రోడ్ల పునరుద్ధరణకు అధికారులు ప్రతిపాదనలు చేసినా నిధులు మంజూరు కాలేదు. మరికొన్ని నిధులు మంజూరు అయినా పనులు ముందుకు సాగడం లేదు. మారుమూల గ్రామాల ప్రజలు రోడ్లను అడిగేవారే లేరు.

సత్తుపల్లిటౌన్: గుంతలతో సత్తుపల్లిలోని జాతీయ రహ దారి వాహనదారులకు చుక్కలు చూపిస్తోంది. ఎన్టీఆర్ ప్రత్యామ్నాయ కాలువబ్రిడ్జిపై గుంతలు పడి చువ్వలు సైతం బయటపడ్డాయి. ఈ రోడ్డుపై ప్రయాణం యమ డేంజర్‌గా ఉందని వాహనదారులు బెంబేలెత్తున్నారు. పట్టణం దాటే వరకు అడుగడుగున గుంతలు ఉండడంతో భయంభయంగా ప్రయాణం సాగించడంతో పాటు.. ఇళ్లు, బండి గుల్ల అవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. అధికార యంత్రాంగం మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదాలు జరగకుండా చూడాలి..



మూలమలుపుల వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ రహదారుల వద్దకు వెళ్లగానే, భయంగా ఉంటుంది. సూచిక బోర్డులు లేక ఇప్పటికే చాలా మంది ప్రమాదాల బారిన పడ్డారు. రోడ్లు గుంతలు పడి ధ్వంసం అయినా అధికారులు పట్టించుకోవటం లేదు. వాహన చోదకుల ఇబ్బందులను తొలిగించాలి. రాత్రి వేళ వచ్చే వారికి చాలా ఇబ్బందిగా ఉంటుంది.

– కందుల బాలచందర్, వెంకటాపురం

సూచికలు కరువై.. ప్రమాదానికి చేరువై..



వనంవారికిష్టాపురం వద్ద సంఘటనా స్థలంలో వాహనాలు(ఫైల్)

ముదిగొండ: మండల కేంద్రం నుంచి కోదాడ ఒక వైపు, ఖమ్మం మరో వైపు వెళ్లే ప్రాంతంలో మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. నేషనల్ హైవే ప్రస్తుతం పనులు జరుగుతున్న ప్రాంతంలో కూడ సూచిక బోర్డులు లేక ఇటీవల పలు ప్రమాద సంఘటనలు జరిగాయి. ఇక గ్రామీణ ప్రాంతాల్లో సైతం పరిస్థితి నెలకొంది. ముదిగొండ నుంచి వల్లబి వెళ్లే రహదారిలో అనేక మలుపులు ఉన్నాయి. కానీ ఒక్క సూచిక బోర్డులు కనిపించటం లేదు. వల్లబి రోడ్డులో కిలోమీటరుకో మూలమలుపు ఉంది. అంతే కాకుండా రహదారుల వెంట చిట్టడవిని తలపించేలా ముళ్ల పొదలు ఉన్నాయి. వాటి పక్కనే వ్యవసాయ బావులు ప్రమాదకరంగా ఉన్నాయి. ముదిగొండ మండలంలో ఇటు ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన రహదారులు ప్రమాదకరంగా ఉన్నా సూచికలు మాత్రం ఏర్పాటు చేయటం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి.

ప్రమాద సంఘటన వివరాలిలా..

ఇటీవల వనంవారికిష్టాపురం వద్ద ట్రాక్టర్ డోజర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి ఓ యువకుడి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో అక్కడే ప్రాణాలు గాలిలో కలిశాయి. వెంకటాపురం సమీపంలోని మేడేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరి దంపతులకు గాయాలైయ్యాయి. తక్షణమే అటుగా వెళుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తక్షణమే స్పందించి పోలీస్‌వాహనంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మూల మలుపుల వద్ద, క్రాసింగ్‌ల వద్ద, జంక్షన్‌లలో స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటుతో పాటు, జీబ్రా గుర్తులు అమర్చాలని పలు వాహనదారులు కోరుతున్నారు.

‘సీతారామ’ ఘనత కేసీఆర్‌దే..



సత్తుపల్లిటౌన్ : సన్మానం అందుకున్న వారితో వెంకటవీరయ్య, తదితరులు

సత్తుపల్లిటౌన్/పెనుబల్లి: సీతారామ ప్రాజెక్టు తమ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ నేతృత్వాన 90శాతం పూర్తి కాగా.. మిగతా పనులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఎద్దేవా చేశారు. సత్తుపల్లి, పెనుబల్లిల్లో శనివారం నిర్వహించిన సమావేశాల్లో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాల తాజా మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలను సత్కరించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ పెళ్లి కానుకగా ఇస్తామన్న తులం బంగారం, కల్యాణలక్ష్మి చెక్కులను మానవతాదృక్పథంతో మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గంలో ఇక రుణమాఫీకి విధివిధానాలు సరిగ్గా లేవని, పంచాయతీల్లో పాలకవర్గాలు లేక సమస్యలు నెలకొన్నందు ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. కాగా, పెనుబల్లిలో జరిగిన సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్ కూడా పాల్గొనగా మండలంలోని వివిధ గ్రామాల్లో నాయకులను వారు పరామర్శించారు. ఈకార్యక్రమాల్లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, కొత్తూరు ఉమామహేశ్వరరావు, చల్లగుళ్ల కృష్ణయ్య, యాగంటి శ్రీనివాసరావు, ఎస్‌కే.రఫీ, దొడ్డా హైమావతి, పగుట్ల వెంకటేశ్వరరావు, కె.రామారావు, వెంకటరెడ్డి, తుంబూరు కృష్ణారెడ్డి, లక్కినేని అలేఖ్య, చెక్కిలాల మోహన్‌రావు, కనగాల వెంకట్రావు, చింతనిప్పు సత్యనారాయణ, చెక్కిలాల లక్ష్మణరావు, కె గోవిందరావు, వాసురెడ్డి, తుంబూరు దామోదర్‌రెడ్డి, టి.సరస్వతి, దొడ్డా శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ

ఎర్రుపాలెం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిఫారసుతో మండలంలోని పది మందికి మంజూరైన రూ.3.49 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం అందజేశారు. లబ్ధిదారులకు చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అందించి మాట్లాడారు. నాయకులు బండారు నర్సింహారావు, అనుమోలు వెంకటకృష్ణారావు, షేక్ జానీబాషా, యన్నం పిచ్చిరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, దేవరకొండ రాజీవ్‌గాంధీ, శీలం అంకిరెడ్డి, శేషిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, తల్లపురెడ్డి వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, పర్వతరెడ్డి పాల్గొన్నారు.

చింతకాని: మండలంలోని మత్కేపల్లి, రాఘవాపురం, కొదుమూరు గ్రామాల్లో లబ్ధిదారులకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న మత్కేపల్లి గ్రామానికి చెందిన వేముల వీరభద్రం, బండి వీరగోపి,



చింతకాని: మత్కేపల్లిలో లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న నాయకులు

సంపత్, పెద్దమంగమ్మ, తిరుపతి వెంకయ్య, జ్యోతి, రాఘవాపురం గ్రామానికి చెందిన బాలస్వామి, రాము, సుధ, కొదుమూరు గ్రామానికి చెందిన రమలకు వైద్య ఖర్చుల నిమిత్తం భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ. 3.54 లక్షల విలువ గల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోపి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గోవిందరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి యూటీఎఫ్ కృషి



మధిర: పతాకావిష్కరణలో పాల్గొన్న యూటీఎఫ్ నాయకులు

మధిర/కారేపల్లి: విద్యారంగ అభివృద్ధికి యూటీఎఫ్ నిరంతరం పనిచేస్తుందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె నాగూర్ వలి తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ మధిర యూనిట్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో యూటీఎఫ్ స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ ఆర్.లక్ష్మణ్‌రావు పతాకావిష్కరణ చేశారు. అదే విధంగా కారేపల్లిలో నిర్వహించిన సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు మాట్లాడారు. ఐదు దశాబ్దాల ఉపాధ్యాయ ఉద్యమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపీయూటీఎఫ్‌గా, రాష్ట్ర విభజన అనంతరం టీఎస్‌యూటీఎఫ్‌గా ఆవిర్భవించిందన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో విద్యారంగ, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పోరాడుతున్నామని, దీనికి పాలక ప్రభుత్వాల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వినోద్ రావు, నాగరాజు, మీరాఖాన్, సాంబయ్య, వీరయ్య, ఇబ్రహీం, చెన్నయ్య, కళావతి, సునీత, ధనిశెట్టి భాస్కరరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు కేవీ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి మంగీలాల్, ఉపాధ్యక్షులు సూర్య, నాగలక్ష్మి, కోశాధికారి నాగేశ్వరరావు, కార్యదర్శులు లకుపతి, గంగాధర్, రామారావు, సోమయ్య, రాంజీ, సక్రాం, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

క్రిస్టియన్లపై దాడులు సరికాదు

సత్తుపల్లి: క్రిస్టియన్లపై దాడులు సరికాదని ఎన్‌సీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూర్ణకంటి యేసుదాసు తీవ్రంగా ఖండించారు. శనివారం సత్తుపల్లి రాజీవ్‌నగర్ క్రీస్తు సంఘ ప్రార్థనా మందిరంలో.. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్‌సీసీ రాష్ట్ర నాయకుల సమావేశంలో యేసుదాసు మాట్లాడారు. ఈ నెల 27న హైదరాబాద్‌లో జైఎంకలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఉంటుందని అందరు హాజరు కావాలని కోరారు. రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షుడు పింగళి సామేలు మాట్లాడుతూ.. ఆదివారం ఎమ్మెల్యే రాగమయి పుట్టినరోజు సందర్భంగా పాస్టర్లు, సంఘ సభ్యులు ప్రార్థనలు చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ జీఎస్ దేవసహాయం, రాష్ట్ర కన్వీనర్ ఎస్.బాలస్వామి, రాష్ట్ర కార్యదర్శి సత్యానందం, నియోజకవర్గం అధ్యక్షుడు జాన్‌మార్క్, మండల అధ్యక్షుడు రవికిరణ్‌పాల్ పాల్గొన్నారు.

వాగ్దానాల అమలు కోసం ఉద్యమిద్దాం

వైరా: ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం ఉద్యమిద్దామని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు సీవై పుల్లయ్య అన్నారు. శనివారం వైరా విక్రమ్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఛలో హైదరాబాద్‌కు సంబంధించిన పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించి మాటాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను విస్మరించిందన్నారు. హామీల అమలుకై.. ఈ నెల 21న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. నాయకులు అర్జునరావు, బాబు, శ్రీనివాసరావు, పూర్ణయ్య, సైదులు, ఉపేందర్, వెంకటేష్, కుటుంబరావు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

మధిర: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ అనీల్ కుమార్ నెహ్రూ, డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి తెలిపారు. శనివారం మధిర రెడ్డి గార్డెన్స్ కల్యాణ మండపంలో నిర్వహించిన శ్రీనిధి జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈఓ వై.ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, ఏఓ సాంబ, వైస్ ప్రిన్సిపాల్ బుచ్చిబాబు పాల్గొన్నారు.

తిరుమలకు ఎమ్మెల్యే అభిమానుల పాదయాత్ర

తల్లాడ: అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి నుంచి మట్టా రాగమయి గెలుపొందితే తిరుమల తిరుపతికి కాలినడకన వస్తామని తల్లాడకు చెందిన యువకులు మొక్కుకున్నారు. మండలంలోని గొల్లగూడెంకి చెందిన బీమిరెడ్డి ముత్తారెడ్డి, బొడ్డు గోపి మరి కొందరు యువకులు తల్లాడ నుంచి పాదయాత్రగా తిరుమలకు బయలుదేరగా.. వారిని ఎమ్మెల్యే అభినందించారు.

ప్రాణాలకు రక్షణ కల్పించాలి

సత్తుపల్లి: ఆస్తిని అప్పగించాలంటూ బంధువులు దాడులకు దిగుతున్నారని పోలీసులు ప్రాణ రక్షణ కల్పించాలని సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో శనివారం ఓ మహిళ ఫిర్యాదు చేసింది. స్థానిక ట్రీట్ రెస్టారెంట్ వీధిలో దేశిరెడ్డి శిరీష నివాసం ఉంటుంది. ఆమె భర్త భాస్కర్‌రెడ్డి కరోనా సమయంలో మూడేళ్ల క్రితం మృతి చెందగా.. అప్పటి నుంచి భర్త తరఫు బంధువులు తన మామగారి తరువాత భర్తకు సంక్రమించిన ఆస్తిని తిరిగి అప్పగించాలని వేధింపులకు, దాడులకు పాల్పడుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన కుమార్తె, కుమారుడు చదువులకు సహకరించకపోగా ఆస్తి కోసం హత్య చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వాపోయింది. ఈ విషయమై సీఐ టి.కిరణ్ మాట్లాడుతూ.. శిరీష ఫిర్యాదు అందిందని, ఆస్తులకు సంబంధించిన వివాదాలను కోర్టు పరిధిలో ఉన్నందున జోక్యం చేసుకోమని తెలిపారు. దాడులకు ఎవరు పాల్పడినా చట్ట పరంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

మద్దతు ధర అందించాలి

బోనకల్: ఆయిల్‌పాం సాగుదారులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరతో పాటు సబ్సిడీ అందించాలని పామాయిల్ రైతుసంఘం నాయకుడు తుంబూరు మహేశ్వరరెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం రైతు సంఘం బృందం బోనకల్ మండలంలోని పామాయిల్ తోటలను పరిశీలించారు. పామాయిల్ టన్ను ధర 20వేలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు పుల్లయ్య, శ్రీనివాసరెడ్డి, పూర్ణచందర్‌రావు, సత్యనారాయణ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశ్వవేదికలపై కూచిపూడి నృత్యానికి ప్రాచుర్యం

సత్తుపల్లిటౌన్: తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కూచిపూడి నృత్యం భారతదేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందటం అభినందనీయమని సత్తుపల్లి ఏసీపీ ఎ.రఘు అన్నారు. కూచిపూడి డ్యాన్స్ మాస్టర్ అనూష స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో కొంతకాలంగా కూచిపూడి నృత్య శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న పదిమంది బాలికలు ఇటీవల కాకినాడ, ఏలూరులో జరిగిన జాతీయస్థాయి కూచిపూడి నృత్య పోటీల్లో అవార్డులు సాధించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఏసీపీ ఎ.రఘు, సీఐ టి.కిరణ్‌తో కలిసి శనివారం విజేతలను అభినందించారు. కూచిపూడి నాట్యాచారిని అనూషను, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ కల్పించాలి

కారేపల్లి: జనాభా ప్రాతిపదికన లంబాడీలకు రిజర్వేషన్లు కల్పించాలని లంబాడీల ఐక్య వేదిక(లైవ్) ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి జిల్లాల ఇన్‌చార్జ్ బానోత్ బాలునాయక్ అన్నారు. శనివారం కారేపల్లిలో మండల ఇన్‌చార్జ్ కల్యాణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం గాదెపాడు గ్రామానికి చెందిన భూక్యా ఝాన్సీ బాయిని ఖమ్మం జిల్లా మహిళా ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. రమేష్ నాయక్, గాంధీ, శ్రీను, రాంబాబు, నవీన్, రవికుమార్ పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

కల్లూరు: చదువు మధ్యలో ఆపేసిన వారు చదువుకోవడానికి ఓపెన్ స్కూల్ ఓ సువర్ణావకాశం అని కల్లూరు విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాల కోఆర్డినేటర్ ఎస్‌కే ఇస్మాయిల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐదు సబ్జెక్టులతో ఎస్సెస్సీ, ఒకే ఏడాదిలో ఇంటర్ పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. ఆసక్తి కల వారు పూర్తి వివరాలకు విజ్ఞాన్ విద్యానికేతన్, కల్లూరు, ఏఐ కోఆర్డినేటర్ ఎస్‌కే ఇస్మాయిల్, సెల్ నంబర్లు 9985835115, 7416812820 లను సంప్రదించాల్సిందిగా కోరారు.

న్యూలిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ భూమేశ్వరరావు, తదితరులు

వైరా: వరంగల్‌లో ఇటీవల జరిగిన షాటోఖాన్ కరాటే పోటీల్లో వైరా శాంతినగర్‌లోని న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించారు. విద్యార్థులు ఎన్.కృష్ణ విశ్వశ్రీ, అమృతవర్షిణి, జేసున అలేష, ఆర్షియా, షిరేస్, దినేష్ సాత్విక్, గణేష్, మేహపూజ్, రేవంత్, రాకేష్, గౌతమ్ వివిధ కేటగిరీల్లో బంగారు పతకాలు, మరో 15 మంది రజత పతకాలు సాధించారని కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేశ్వరరావు తెలిపారు. విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్ సుమన్, ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూ, ఏఓ నర్సింహారావు కరాటే మాస్టర్ మహబూబ్ శనివారం అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తల్లాడ: తల్లాడ 11కేవీ పరిశ్రమల ఫీడర్‌లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆర్థిక సాయం

ముదిగొండ: మండలంలోని న్యూలక్ష్మీపురం కేజీబీవీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అభియశ్రీ అండర్ 19 అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొనడానికి సెప్టెంబర్ 4,5తేదీల్లో నేపాల్ వెళ్తుంది. దీంతో ఆమెకు హెల్పింగ్‌హ్యాండ్స్ ఫౌండేషన్ వారు శనివారం కేజీబీవీలో రూ.30వేలు నగదును సాయమందించారు. కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

తొగర ముత్తయ్య కుటుంబానికి..

కారేపల్లి: కారేపల్లి భారత్‌నగర్ కాలనీకి చెందిన తొగర ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్.గౌసుద్దీన్ రూ.5వేలతో పాటు, 50కేజీల బియ్యాన్ని వితరణగా శనివారం అందజేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం పంపిణీ

పెనుబల్లి: సప్తపది లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వీయంబంజర్ పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం పంపిణీ చేశారు. క్లబ్ సభ్యుడు రామడుగు రాజు జన్మదినం సందర్భంగా ఆయన ఇచ్చిన విరాళంతో కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ అబ్దుల్ సలాం, జనార్దన్, అధ్యక్షుడు సుబ్బారావు, బాబురావు, శ్రీధర్, ఆనంద్, రామారావు, జయరాం, మల్లికార్జున్‌రావు, కిషోర్, నాగేశ్వరరావు, మంగపతిరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని కలిసిన నంబూరి

సత్తుపల్లిరూరల్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను హైద్రాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జిల్లా పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల భద్రాచలంలో వచ్చిన వరదల వల్ల తీవ్ర నష్టం జరిగిందని, ఆ ప్రాంతంలో పర్యటించి ఆదుకోవాలని నంబూరి కోరారు.